హైకోర్టు జడ్జిలను కలిసిన కలెక్టర్ సుమిత్ కుమార్


హైకోర్టు జడ్జిలకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్

భీమవరం (ప్రకాశం చౌక్): భీమవరంలో 14 కోర్టు భవనాల కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు భీమవరంకు విచ్చేసి హైకోర్టు జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి, జస్టిస్ నినల జై సూర్య, జస్టిస్ సుబ్బారెడ్డి సత్తిలను శనివారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు.

వేంకటేశ్వరుని సన్నిధిలో...

భీమవరం (ప్రకాశంచౌక్): రాష్ట్ర హైకోర్టు జడ్జి గౌరవ జస్టిస్ ఏవీ శేషసాయి దంపతులు భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతీ సమేత వేంకటేశ్వర స్వామి వారిని శనివారం దర్శించుకున్నారు. మందిర అధ్యక్ష, కార్యదర్శులు కంతేటీ వెంకటరాజు, కుక్కల బాల వారికి స్వాగతం పలికారు. ఈనెల 15 నుంచి భీమవరం డీఎన్ఆర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్న అతిరాత్ర మహాయాగం కార్యక్రమానికి రావాలని యజ్ఞ సంచాలకులు ఆహ్వాన పత్రికను వారికి అందజేశారు.

ఆఖరి రోజూ తారాస్థాయిలో ప్రచారం


ఆకివీడు: సమతానగర్‌లోని చెంచు కాలనీలో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ జిల్లా పెద్దిరాజు

ఆకివీడు: ప్రచార గడియల ఆఖరి రోజు శనివారం వైఎస్సార్ సీపీ ప్రచారం విస్తృతంగా జరిగింది. సంక్షేమ పథకాలు కావాలంటే మళ్లీ జగనన్న రావాలని, మా ఓటు జగనన్నకే అంటూ నినాదాలతో ప్లేకార్డులతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్థానిక సమతానగర్‌లోని చెంచు కాలనీలో సంచార జాతుల ఇళ్ల వద్ద కౌన్సిలర్ జిల్లా పెద్దిరాజు ప్రచారం కొనసాగించారు. నినాదాలు చేస్తూ ప్రచారంలో చెంచుకులస్తులు పాల్గొన్నారు. మండలంలోని చినమిల్లిపాడులో గ్రామ సర్పంచ్ గురుదాసు సీత, ఉపసర్పంచ్ గురుదాసు బాలాజీల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఇంటింట ప్రచారాన్ని హోరెత్తించారు. స్థానిక నగర పంచాయతీలోని పలు వార్డుల్లో చైర్‌పర్సన్‌జామి హైమావతి ప్రచారంలో పాల్గొని, ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న పథకాలు మళ్లీ అమలులోకి రావాలంటే ఉండిలో పీవీఎల్.నర్శింహరాజు గెలవాలని, సీఎంగా జగన్ ప్రమాణ స్వీకారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమాల్లో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మీ, ఏఎంసీ చైర్మన్ ఎస్కే. రసూల్‌బీబీ, పట్టణ వైసీపీ అధ్యక్షులు అంబటి రమేష్, వైస్‌చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స, కౌన్సిలర్లు పడాల శ్రీనివాసరెడ్డి, కట్టా రవి, గేదల అప్పారావు, కటికతల జాన్ వెస్లీ,దొడ్డి జగదీష్, తిరుమారెడ్డి మాధవి, మోటుపల్లి కుమారి, నిమ్మల నాగు, అగ్రపున్నీసాబేగం, ఎండీ.జక్కీ, మన్నేలలితాదేవి, గుండుగొలను సావిత్రీ, మండల పార్టీ అధ్యక్షులు అన్యెం కృష్ణ, యూత్ కమిటీ అధ్యక్షులు చిక్కాల చిన్నా, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.

ఉండిలో వైఎస్సార్ సీపీ ఖాయం

ఉండి: ఉండి నియోజకవర్గంలో ఈసారి వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయమని సర్పంచ్ కమతం సౌజన్యబెనర్జీ అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రం ఉండిలో సర్పంచ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిస్వార్థంగా అందించిన సంక్షేమ పథకాలే వైఎస్సార్ సీపీ విజయానికి నాంది పలుకుతాయన్నారు. ఉండిలో వైఎస్సార్ సీపీ తప్ప మరోపార్టీకి అవకాశమే ఉండదని అన్నారు. సంక్షేమ పథకాలు పొందిన ప్రజలంతా ఆయన రుణం తీర్చుకునేందుకు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ కమతం బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి సీఎం జగన్

వీరవాసరం: బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ ఒక్క వైస్సార్ సీపీ మాత్రమేనని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. వీరవాసరం మండలంలోని పలు గ్రామాల్లో శనివారం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. భీమవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హయాంలో జరిగిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బూత్ కన్వీనర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


ఆకివీడు: చినమిల్లిపాడు గ్రామంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు గురుదాసు సీతాబాలాజీ


ఉండి: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ సౌజన్యబెనర్జీ, వైఎస్సార్ సీపీ నాయకులు


వీరవాసరం: ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

విజయం వైఎస్సార్ సీపీదే..

జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, ఆయన పాలనలో ఉండి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధితో ఈసారి టీడీపీ కంచుకోట బద్దలు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్ సీపీ ప్రతినిధులు. పీవీఎల్ గెలుపు ఖాయమని.. ఫ్యాన్ జోరుకు తిరుగుండదని అంటున్నారు. పలువురి ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు వారి మాటల్లోనే...

– ఆకివీడు

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించారు



జగన్ పాలనలో నియోజకవర్గ అభివృద్ధికి పీవీఎల్ కృషి చేశారు. స్థానిక నగర పంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించారు. ఎప్పటినుంచో ఉన్న శాంతినగర్ మురుగు సమస్య పరిష్కారానికి రూ.1.50 కోట్లు వెచ్చించి రోడ్లు, డ్రెయినేజీ సౌకర్యం కల్పించాం. ఇంకా రూ.16 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ఐదేళ్లుగా నియోజకవర్గంలోని గడపగడకు వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రెయినేజీ నిర్మాణాలు చేపటాం.

జామి హైమావతి, చైర్‌పర్సన్, ఆకివీడు నగర పంచాయతీ

పేదల జీవితాల్లో వెలుగులు నింపారు



సంక్షేమ పథకాలు, ఇళ్ల నిర్మాణాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు జగన్ సహకారంతో పీవీఎల్ నరసింహరాజు కృషి చేశారు. జగనన్న చేయూత, జగన్న చేదోడు, అమ్మ ఒడి, రైతు భరోసా పథకాలతో పాటు ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్షల విలువైన ఆపరేషన్లు చేయించారు. సీఎం రిలీఫ్ ఫండ్ అందే విధంగా కృషి చేశారు. నాడు – నేడు పథకంతో నియోజకవర్గంలో పలు ప్రభుత్వ పాఠశాలల్ని అభివృద్ధి చేశారు. నియోజకవర్గానికి పీవీఎల్ ఎమ్మెల్యే అయితే మరింత అభివృద్ధి సాధించవచ్చు.

– బొక్కా వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్, ఉండి

నిత్యం ప్రజాక్షేత్రంలోనే...



నియోజకవర్గాన్ని గత కొన్నేళ్లుగా పాలకులు నిర్లక్ష్యం చేశారు. పీవీఎల్, వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజా క్షేత్రంలోనే ఉండి కష్టపడ్డారు. ప్రతి వీధిలో సీసీ రోడ్లు, పలు అభివృద్ధి పనులు చేసేందుకు పీవీఎల్ సహకరించారు. రైతులను ఆదుకున్నారు.

– ఎస్కే.రసూల్ బీబీ, చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఆకివీడు

ప్రజల మద్దతే శ్రీరామరక్ష

- ఉండి అసెంబ్లీ అభ్యర్థి పీవీఎల్.నర్శింహరాజు వెల్లడి
- ఉండిలో ఎన్నికల ప్రచారం


విస్తృత ప్రచారంలో ఉండి అసెంబ్లీ అభ్యర్థి పీవీఎల్.నర్శింహరాజు(ఫైల్)

ఆకివీడు: నియోజకవర్గ ప్రజల మద్దతే తనకు శ్రీరామరక్ష అని, ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా విజయం సాధిస్తానని ఉండి అభ్యర్థి పీవీఎల్.నర్శింహరాజు అన్నారు. శనివారం ఉండిలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ విస్తృత ప్రచారంతో ఫ్యాను హైస్పీడులో తిరుగుతోందని, ఫ్యాన్ గాలికి సైకిల్ అడ్రస్సులేకుండా పోతుందని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాలు, అభివృద్ధి పనులతో టీడీపీ కంచుకోట తునాతునకలైపోతుందన్నారు. ఏప్రాంతానికి వెళ్లినా ఫ్యాను గాలితో చల్లగా జీవిస్తున్నామని చెబుతున్నారని పీవీఎల్ అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో, ప్రజలందరినీ కలుసుకుని వైఎస్సార్ సీపీ నర్సాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను, ఉండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశానన్నారు. భానుడి భగ భగల్ని లెక్కచేయకుండా ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టించే విధంగా ఎన్నికల ప్రచారాన్ని తనతో పాటు కార్యకర్తలు, నాయకులు నిర్వహించినట్లు చెప్పారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి రెండు రోజుల పర్యటనతో నియోజకవర్గంలోని కార్యకర్తల్లో మరింత జోష్ పెరిగిందన్నారు. కార్యకర్తలు నాయకులు, ఉత్సాహంగా ప్రచారాన్ని కొనసాగించారని చెప్పారు. ప్రచారంలో ఏ గ్రామానికి వెళ్లినాప్రజలు బ్రహ్మరథం పట్టారని. హారతులు, పూలమాలలతో మహిళలు ముంచెత్తారని పీవీఎల్ చెప్పారు. చేతి వృత్తులు, ఇతర వృత్తిదారుల్ని కలుసుకున్న తరుణంలో వారి నోట జగన్ విజయం మాట రావడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఎన్నికల ప్రచారం ఆద్యంతం ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెట్టించే విధంగా కొనసాగిందన్నారు. ఈ ఎన్నికల్లో తనకు 25 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలుస్తానన్న ధీమాను వ్యక్తం చేశారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం గట్టండి


వెంపలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత 58 నెలల్లో ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగేందుకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అటువంటి సంక్షేమ ప్రభుత్వానికి మనమంతా పట్టం గట్టాలని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలంలోని పెదగరువు, వెంప, తోకతిప్ప గ్రామాల్లో శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేశారని తెలిపారు. గ్రామ గ్రామాన సచివాలయాలు, ఆర్‌బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లు నిర్మించడంతో పాటుగా సచివాలయంలో 11 మంది వివిధ శాఖల ఉద్యోగులను నియమించి ప్రతి 50 కుటుంబాలకు వలంటీర్‌ను నియమించి గడప వద్దకే సంక్షేమ పథకాల లబ్ధి అందజేశారన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు నరసాపురం ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలకు మనమంతా అండగా ఉండి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అల్లూరి కృష్ణంరాజు, వెంప సొసైటీ త్రి సభ్య కమిటీ ఛైర్మన్ కలిదిండి మురళీ కృష్ణంరాజు, సర్పంచ్ తిరుమాని శ్రీను, ఎంపీటీసీ బొమ్మిడి కొండరాజు, శ్రీరామపురం ఫణిరాజు, కలిదిండి అప్పలరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటించాలి

నరసాపురం పార్లమెంటు వ్యయ పరిశీలకులు ఐ.ఆర్.యస్. పియూష్ శుక్లా

భీమవరం(ప్రకాశం చౌక్): కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నరసాపురం పార్లమెంటు నియోజవర్గనికి పోటీలో ఉన్న 21 మంది అభ్యర్థుల ప్రచారాలకు సంబంధించి వ్యయాల రిజిస్టర్లను నరసాపురం పార్లమెంటు వ్యయ పరిశీలకులు పియూష్ శుక్లా శనివారం క్షుణంగా పరిశీలన చేసి, పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల సంఘం నియమ నిబంధలను అనుసరించి అభ్యర్థుల పార్టీ ప్రచారాల ఖర్చులు ఉండాలన్నారు. రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి రూపాయని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి వ్యవహరించాలన్నారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పార్టీల అభ్యర్థులు నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలకుల సహాయకులు, పోటీలో ఉన్న అభ్యర్థులు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోండి

ఉండి: కుల, మతాలకు అతీతంగా ఓటర్లు నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్‌ఆదిత్య పత్రికా ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని 238 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 2.24 లక్షల మంది ఓటర్లు ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 38 సమస్యాత్మక గ్రామాలు ఉన్నాయన్నారు. వాటిలో ఉండి మండలంలో 8, కాళ్లలో 10, ఆకివీడు 10, పాలకోడేరు 10 చొప్పున సమస్యాత్మక గ్రామాలను గుర్తించినట్లు తెలిపారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేదుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలీస్ బందోబస్తుతో పాటు 37 రూట్లలో 238 పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించేలా 29 వివిధ రకాల వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. జీపీఎస్ ఆధారంగా పోలింగ్ సామాగ్రి తరలింపుకు 24 బస్సులు,5 మినీ బస్సులు ఏర్పాటు చేసామన్నారు.పోలింగ్ రోజున,దాని ముందురోజున ఏవైనా సమస్యలు తలెత్తితే 08816 276646 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి సమచారం అందజేయాలన్నారు.

హైకోర్టు జడ్జిలకు సన్మానం


భీమవరంలో జస్టిస్ బి.కృష్ణమోహన్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం


జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

పట్టణంలోని ఆనంద్ ఇన్ ఫంక్షన్ హాల్లో భీమవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి దంపతులను, జస్టిస్ బి.కృష్ణమోహన్ దంపతులను శనివారం ఘనంగా సన్మానించారు. పాత సివిల్‌కోర్టు ప్రాంగణంలో రూ.80.60 కోట్ల వ్యయంతో నూతనంగా కోర్టు భవనాల సముదాయాల నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు శనివారం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, హైకోర్టు జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్, హైకోర్టు జడ్జి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి పట్టణానికి వచ్చిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. జస్టిస్ నినల జైసూర్య, జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి, జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి చింతలపూడి పురుషోత్తంకుమార్, భీమవరం మూడో అదనపు కోర్టు ఇన్‌చార్జి జడ్జి డి.సత్యవతి, సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి, భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మోగ్గళ్ల వెంకటరమణారావు, పాకా రమేష్‌బాబు పాల్గొన్నారు.

– భీమవరం